# శ్రీబాలాజీ వికలాంగుల శస్త్ర చికిత్సా పరిశోధన మరియు అధ్యయన కేంద్రం (బర్డ్ ఆసుపత్రి)

తిరుమల తిరుపతి అనగానే గుర్తుకు వచ్చేది శ్రీ వేంకటేశ్వరుని దివ్య మంగళ స్వరూపం. అయితే అంగ వైకల్యము కలవారికి గుర్తుకు వచ్చేది ఆ శ్రీవారి సన్నిధిలో తి.తి. దేవస్థానం ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్య పరికరాలతో అంగవైకల్యాన్ని తీర్చిదిద్దే 'బర్డ్' ఆసుపత్రి. బాలాజీ వికలాంగుల శస్త్ర చికిత్సా మరియు అధ్యయన కేంద్రం ''బర్డ్ ఆసుపత్రి'' 1985లో ప్రారంభమైన నాటినుండి లక్షలాది వికలాంగులకు సేవలను అందిస్తోంది.



చికిత్స పొందుతున్నవికలాంగుడు

స్వర్గీయ ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన ప్రోత్సాహంతో, పోలియో శస్త్ర చికిత్సలో ఆంధ్రా ఘనాపాటి అయిన స్వర్గీయ డా సి. వ్యాఘ్రేశ్వరుడు నేతృత్వంలో ఈ ఆసుపత్రి నిర్మాణానికి అంకురార్పణ జరిగినది. 50 పడకలతో ప్రారంభమైన ఈ ఆసుపత్రి నేడు 300 పడకల స్థాయికి చేరుకుని దేశ విదేశాల నుండి వచ్చే అంగవైకల్యులకు శస్త్రచికిత్సలను అందిస్తోంది. ప్రముఖ పోలియో, ఎముకల వైద్యనిపుణులు అయిన డాక్టర్ కె.వి. సుబ్బారావుని బర్డ్ ఆసుపత్రి డైరక్టరుగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా నియమించడం జరిగినది. డాక్టర్. వ్యాఘ్రేశ్వరుడి శిష్యుడు అయిన డాక్టర్ సుబ్బారావు డైరెక్టరుగా భాద్యతలు స్వీకరించిన నాటి నుండి నూతన పద్ధతిలో వికలాంగులకు సేవలను అందిస్తూ, బర్డ్ ఆసుపత్రి సేవలను మరింత విస్తృతం చేయడం విశేషం. సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే అనేకమంది వికలాంగులకు ఉచితంగా కాలిపర్సు, కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించడమేకాక,రోగి ఆసుపత్రిలో చేరిననాటి నుండి చికిత్స పూర్తి అయ్యేవరకు రోగికి అతని సహాయకునికి కూడా ఉచిత భోజన, వసతి కల్పించి ఏ విధమైన ఫీజులు వసూలు చేయకుండా వికలాంగులను ఆదుకొనడం జరుగుతుంది.

దేశం నలువమూలలా బర్డ్ ఆసుపత్రి తరపున పోలియో క్యాంపులు నిర్వహించినప్పటికీ మారుమూలల గ్రామాలలోని వికలాంగులు, అజ్ఞానం, నిరక్షరాస్యత కారణంగా వికలాంగుల లాగే వుండిపోవడం విచారకరమని డైరెక్టర్ డా సుబ్బారావు అభిప్రాయం వ్యక్తపరిచారు. అటు వంటి వికలాంగులనుకూడా సక లాంగులుగా చేసే వినూత్న పథకాన్ని ఆయన ప్రారంభించ నున్నారు. అదే 'ప్రజలవద్దకు వైద్యం'. ఈ కార్య క్రమం ద్వారా వికలాంగులు వుండే గ్రామాలకి బర్డ్ ఆసుపత్రి వైద్య బృందాలు వెళ్ళి వారికి చైతన్యం కలుగ జేసి శస్త్ర చికిత్సలను ఉచితంగా నిర్వ హించి తద్వారా వారిని సకలాంగులుగా తీర్చిదిద్దడం, పోలియో బాధితులకే కాకుండా సెరిబలపాలసీ, అనమాలిస్, పారాప్లీజియా తదితర అన్నిరకాల కీళ్ల, జాయింట్లు సంబంధమైన అవయవాలను సక్రమంగా అమర్చేందుకు వివిధ రకాల చికిత్సలను అందిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. అంతేకాకుండా

వెన్నెముకకు సంబంధించిన వైద్య పరీక్షలను త్వరలోనే బర్డ్ ఆసుపత్రిలో ప్రవేశ పెట్టబోవుచున్నట్లు ఆయన తెలియజేసారు.

అత్యాధునిక పద్ధతులతో నిర్మించబడిన ఈ ఆసుపత్రిలో ఆధునిక వనరులతో కూడిన అయిదు ఆపరేషన్ ధియేటర్లు, అధునిక కృత్రిమ అవయవాల కేంద్రం, ఫిజియోథెరపీ విభాగాలు వున్నవి. అత్యంత ఆధునిక వైద్య పద్ధతులను ఈ ఆసుపత్రి వైద్య బృందం అధ్యయనం చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశీలనార్ధక వ్యాసాలను సమర్పించడం జరుగుతున్నది. అంతేకాకుండా పలు రకాల పరిశోధనా కార్యక్రమాలను ఈ ఆసుపత్రిల్లో నిర్వహించడం, నిష్ణాతుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుంది. పోస్టుగ్రాడ్యుయేట్సుకి కూడా ఈ ఆసుపత్రిలో తరిఫీదు ఇస్తారు.

ఒకప్రక్క వేలాదిమందికి పోలియో శస్త్ర చికిత్సలను అందించడమేకాక వివిధ రకాల ఎముకలు, కీళ్ళు వ్యాధులకు సంబంధించిన రోగాలతో బాధపడుతున్న రోగులకు కూడా సేవలను అందించడానికి 'బర్డ్ హాస్పిటల్ ముందుకు వస్తుంది. వారానికి మూడురోజులలో ప్రత్యేకంగా క్లినిక్‌లు నిర్వహించి ఆయా రోగాలకు సంబంధించిన రోగులను ఉచితంగా పరీక్షించి తగు వైద్య సహాయం అందిస్తున్నారు. రోగుల వద్దనుండి ఏ విధమైన ఫీజులు వసూలు చేయకుండా రోగులకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం మానవసేవే మాధవ సేవ అన్న సూక్తి నిజం చేస్తోంది.

**ఈ ఆసుపత్రికి విరాళాలు ఇచ్చేవారికి 80 (జి) ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది.**

అను నిత్యం ఔట్ పేషెంట్ల విభాగం చాలా రద్దీగా వుండడమే కాకుండా రాబోవు రెండు సంవత్సరాల కాలానికీ వేల సంఖ్యల రోగులు తమపేర్లను నమోదు చేసుకొన్నారు. రోగులతో రద్దీగా ఉన్నప్పటికీ ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం గమనార్హం.పల్స్‌పోలియో ప్రోగ్రాములతో పోలియో మహమ్మారి ఆంధ్ర ప్రదేశలోనే కాకుండా మిగతా రాష్ట్రాలలో కూడా తగ్గు ముఖం పట్టినది కాబట్టి రాబోవు రెండు సంవత్సరాల తరువాత పోలియో రోగుల శస్త్ర చికిత్సలు కూడా తగ్గు ముఖంపట్టే అవకాశం వున్నది.

ఇది దృష్టిలో వుంచుకొని బర్డ్ ఆసుపత్రి వినూత్న శస్త్ర చికిత్స వైద్యము (సూపర్ స్పెషాలిటీ యూనిట్స్) పీడియాట్రి ఆర్థోపెడిక్ సర్జికల్ యూనిట్, కుజంటల్ యునా మలీ కరక్షన్ యూనిట్, పీడియాట్రిక్ ప్లాస్టిక్ ఆర్థోయూనిట్, టోమా యూనిట్ మొదలైన విభాగాలను బర్డ్ ఆసుపత్రిలో చేర్చి బర్డ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపొందించుటకు పథకం తయారు చేయబడుతోంది.

ఫిజియోథెరపీ, ఆక్యుపేషన్ థెరపీలో నూతన పరికరాలను సమకూర్చి పోలియో వ్యాధిగ్రస్తులకు, పక్షవాత రోగులకు, నడ్డి దెబ్బ తగిలి, కాళ్ళు చేతులు చొచ్చుకొని పోయిన వారికి అధునాతన వైద్య శస్త్ర, శరీరక వ్యాయామములు నేర్పి తగు రీతిలో



బర్డ్ ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతున్న అప్పటి ఆరోగ్య శాఖా మంత్రి శ్రీమతి ఎస్. అరుణ

ఆయా రోగులు తమ దైనందిక పనులు తాము చేసుకొనేటట్లు తరిఫీదు ఇస్తారు. చికిత్స పూర్తి అయిన వెంటనే వారు ఏ వృత్తికి అర్హులో ఆ సర్టిఫికేటు ఇస్తారు.

దక్షిణ భారతదేశంలో అతి పెద్దదైన కృత్రిమ అవయవ కేంద్రము ఈ బర్డ్ ఆసుపత్రిలో వున్నది. అధునాతన పద్ధతులలో అవయవాలు తయారుచేయడమేకాక, క్యాలిపర్సు క్రచ్చీ మొదలగు పరికరాలను ఉచితముగా పంపిణీ చేయుట ఈ ఆసుపత్రి ప్రత్యేకత.

బర్డ్ ఆసుపత్రిలో పోలియో రోగులను సోమవారము, బుధవారము, శుక్రవారము ఒ.పి. విభాగములో పరీక్ష చేసి శస్త్ర చికిత్స అవసరమైతే వారిని ఆసుపత్రిలో చేర్చి మంగళవారము నుండి శనివారము వరకు జరుగు శస్త్ర చికిత్సలలో వారికి శస్త్ర చికిత్స చేస్తారు. శస్త్ర చికిత్స అవసరము లేనివారికి ఫిజియోథెరపీ నేర్పి తగు పరికరములు ఇచ్చి వారికి నడక నేర్పిస్తారు. ఈ వైద్యమేకాకుండా సోమవారంనాడు 12 గంటల తరువాత పెయిన్ క్లినిక్, బుధవారం కీళ్ళ నొప్పుల క్లినిక్, శుక్రవారంనాడు నడ్డినొప్పి ఆస్టియోపోరోసిస్ క్లినిక్ నడుపుతున్నారు.

పైన చెప్పిన సేవలే కాకుండా ఎముక విరిగి వంకరగా అతుక్కొనడము లేదా అతుక్కొనక పోవడము మొదలగు క్లిష్ట శస్త్ర చికిత్సలు కూడా ఈ ఆసుపత్రిలో చేస్తారు.

---

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

## బాలాజి వికలాంగుల శస్త్ర చికిత్స పరిశోధనా మరియు పునరావాస కేంద్రం (బర్డ్) -- నిరంతర సేవాకార్యక్రమం

తిరుమల తిరుపతి దేవస్థానంవారు, శారీరకవికలాంగములతో బాధపడువారికిసేవచేస్తూఉపశమను కలుగజేయుటకొరకై 'బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్జరీ రీసెర్చి మరియు రిహాబిలిటేషన్ ఫర్ ది డిసేబల్డ్'(బాలాజి వికలాంగుల సంస్థ) సంస్థను స్థాపించింది. ఈ సంస్థ తి.తి. దేవస్థానం చేస్తున్న మానవసేవకు ప్రధానప్రతీక

1985 లోస్థాపింపబడిన 'బర్డ్ సంస్థ అర్థోపెడిక్స్. (శల్యవైద్యం) రంగంలో అనేకవిధాలుగా కృషి చేస్తున్నది. కాన్‌జెనిటల్ అనోమలిస్, సెరిబ్రాల్‌పల్సీ రోగులు మరియు పోలియో వ్యాధిగ్రస్థులకు ఈ ఆసుపత్రిలో విలువైన చికిత్సను చేస్తూ, నిరుపేదల సేవలో అంకితమైపూర్తి బాధ్యతలతో సేవలందిస్తున్నది.

### 'బర్డ్' ప్రధాన అంశములు

- ★ చికిత్సలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి చిన్నపిల్లల శల్య శస్త్ర చికిత్స, కీళ్ళమార్పిడి మరియు పునరావాసం కల్పించుట.
- ★ 300 పడకల సామర్ధ్యంతో, నాలుగు ఆపరేషన్ థియేటర్లతో ఎయిర్‌కండిషన్‌తో కూడిన ఆసుపత్రి.
- ★ ఉచితంగా కృత్రిమ అవయవాల వితరణ, సహాయము, ఊతనందించుట.
- ★ ''బర్డ్''కు అందించే అన్ని విరాళాలపై ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 (జి) క్రింద పన్ను మినహాయింపు.
- ★ 5 లక్షల రూపాయలిచ్చిన దాతల పేర్లు పోటోలతోకూడ ''బర్డ్'' ఆసుపత్రిలో రిసెప్షన్ హాలులో ఏర్పాటు చేస్తారు.
- ★ ఒక సంవత్సరంలో (కాలండర్ ఇయర్) 5 మందికి 3 రోజులపాటు తిరుమలలో స్వామివారి ఉచిత దర్శనం. 10 లడ్లు (చిన్నవి), ఒక దుప్పట, శ్రీ వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల వెండి బొమ్మలుగల జ్ఞాపిక (ఒకసారి) బహుకరణ.
- ★ రు. 10 లక్షలు లేదా పైగా విరాళమిచ్చిన దాతల పేర్లు రూమువద్ద ఏర్పాటు చేయబడును.

సహృదయులైన దాతలు ''బర్డ్'' కు అందజేసే విరాళాలు వివిధ ప్రాజెక్టుల అమలు, ఉచితంగా కృత్రిమ అవయవాల సరఫరా, ఉచితంగా ఆహారం, తగ్గింపు రేట్లతో రోగులకు ప్రయాణ సౌకర్యాలు కల్పించుటకు వినియోగించడం జరుగుతుంది.

విరాళాలను-- కార్యనిర్వహణాధికారి, బర్డ్ ట్రస్టు, తి.తి. దేవస్థానములు, తిరుపతి - 517 501 వారి పేరుతో డిమాండు డ్రాఫ్టులద్వారా పంపవచ్చును.

కార్యనిర్వహణాధికారి